ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disitrcts

సంపుటి - 03 సంచిక -50 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 9 జూన్ 2026


## విశాఖ స్టీల్ ప్లాంటులో
# ఘోర ప్రమాదం..

### హాట్ మెటల్ పడి ఎనిమిది మంది సజీవ దహనం

**స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన**

**పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన**

**విశాఖపట్నంజూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో సోమవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు సజీవ దహనం కాగా, మరికొందరు తీవ్రంగా **మిగతా 2లో...**



## పెళ్లికి ముందు సంబంధం తప్పుకాదు



**పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు**

**కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన గాజుల తిరుపతి కేసులో సుప్రీం తీర్పు**

**మారుతున్న కాలంలో ఇది సాధారణం**

**దీని ఆధారంగా క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమన్న కోర్టు**

**ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశం**

**న్యూఢిల్లీ,జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
ఇద్దరు మేజర్లు ఇష్టపూర్వకంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం పెట్టుకుంటే.. దాని ఆధారంగా వారి ప్రవర్తన లేదా క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమని సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. పరస్పర అంగీకారంతో సాగిన ఇలాంటి సంబంధాలను చట్టం ఏమాత్రం నిషేధించలేదని స్పష్టం చేసింది.తెలంగాణకు చెందిన గాజుల తిరుపతి అనే అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అయితే పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం**మిగతా 2లో...**

## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

**సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు**

**రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం**

**ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**




**న్యూఢిల్లీ,జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ **మిగతా 2లో...**

## ప్రజల భవిష్యత్ బాగు చేసే
# బాధ్యత ప్రభుత్వానిదే

### భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ

**క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ**

**ట్యాంపర్ చేయకుండా పకడ్బందీగా భూ రికార్డులు**

**గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారు**

**గొడ్డలి పట్టే వారికి నాగలి పట్టే వారి బాధలు ఎలా తెలుస్తాయి**

**ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నాం**

**సిద్ధాంతంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ**

**సాగు,తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్న చంద్రబాబు**

**భీమవరం,జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని అన్నారు. సోమవారం సిద్ధాంతంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.**మిగతా 2లో...**





## ఆంధ్రా పేపర్ మిల్స్‌తో గోదావరి కాలుష్యం

**షోకాజ్ నోటీసులు జారీ చేయండి**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం**

**అమరావతి,జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ రోజు సేకరించిన నమూలాను ప్రయోగశాలలో **మిగతా 2లో...**



# ఏకగ్రీవంలాంఛనమే

**నామినేషన్లు వేసిన టిడిపి రాజ్యసభ అభ్యర్థులు**

**సానా సతీశ్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ నామినేషన్లు**

**అమరావతి,జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా సానా సతీశ్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం ఉదయం ఏపీ అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం 10:50 గంటల నుంచి 11:50 గంటల వరకు నామినేషన్ కార్యక్రమం జరిగింది. రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణికి ముగ్గురు టీడీపీ అభ్యర్థులు.**మిగతా 2లో...**

# 'నాలెడ్జ్' విప్లవం

**రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ -రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్ధరణ**

**ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు ఉచిత డిజిటల్ కోచింగ్**


**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి**



2లో.

## నేడు ఢిల్లీకి చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**10న ఎన్డీఎ పాలిత రాష్ట్రాల సిఎం, డిప్యూటి సిఎంల భేటీ**



2లో.

## సిగరెట్‌లా ..సమాజానికి వైసిపి తీవ్ర హానికరం

**ఈ విషయాన్ని కూటమి నేతలు రోజా చెప్పాల్సిందే**

**నంద్యాల పర్యటనలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్**



2లో.

# వేంపెంట శ్రీ రామాలయం ప్రతిష్ట మహోత్సవానికి అందరికీ ఆహ్వాన పత్రికలు ఇచ్చిన చైర్మన్ టేకూరి. రామసుబ్బమ్మ

## వేంపెంట శ్రీ రామాలయ 98 సంవత్సరాల చరిత్రకు నూతన అధ్యాయం

**:-డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు(సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు)**

**పాములపాడు జూన్ 8 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామం లో ఈనెల-15, 16, 17 వ తేదీలలో జరిగే శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్సమేత శిఖర ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవానికి రావాలని ఆలయ చైర్మన్ టేకూరి.రామసుబ్బమ్మ ఆహ్వాన పత్రికలను నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ & మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి లకు, అందరూ ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు & హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు శ్రీ రామాలయ పునర్ ప్రతిష్ఠ మహోత్సవానికి అందరికీ పేరుపేరునా ఆహ్వానం పలుకుతూ ఏడు సంవత్సరాల నిరీక్షణకు ముగింపు 31/03/2019 తారీఖు నా, స్వర్గీయ టేకూరి గాండ్ల కృష్ణుడు, టేకూరి.రామ సుబ్బమ్మ మరియు కొంత మంది పెద్దల సమక్షంలో పునర్నిర్మాణానికి పునాదులు వేశారు.
98 సంవత్సరాల చరిత్రకు నూతన అధ్యాయం ప్రారంభం అవుతుందని అన్నారు.మా పూర్వీకులు భక్తి శ్రద్ధలతో పవిత్ర శ్రీ రామాలయం ( 15/02/1828 తారీఖు నా, స్వర్గీయ టేకూరు గాండ్ల చెంచు రెడ్డి భార్య బూసెమ్మ)



నిర్మించారన్నారు.నేడు భగవంతుని అనంత కృపతో భక్తుల విశ్వాసంతో, గ్రామ ప్రజల సహకారంతో,ప్రభుత్వ అండదండలతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.మరలా నూతన కాంతులను సంతరించుకొని దివ్య కాంతుల మధ్య, విరాజిల్లుతున్న శ్రీ రామాలయం పునర్ ప్రతిష్టా కార్యక్రమం జరుగుతుందన్నారు.శ్రీరాముని సంకల్పమే ఈ మహత్తర కార్యానికి మూలం అని అన్నారు. మా అమ్మ శ్రీ రామాలయ చైర్మన్ టేకూరి.రామ సుబ్బమ్మ ఆధ్వర్యంలో శ్రీ రామాలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరగబోతోందన్నారు.నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో శ్రీ రామాలయం ప్రాంగణంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈనెల అంటే జూన్ 15, 16, 17వ తేదీలలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగావేదమంత్ర ఘోషల మధ్య యాగాలు, హోమాలు, వైదిక పూజలు, భక్తి సంగీత కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వేడుకలు ఉంటాయన్నారు. వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద, వసతి ఏర్పాటు చేయబడిందని అన్నారు.ఎన్నో కార్యక్రమాలు తో పాటు, ముఖ్యం గా బాహుబలి హనుమాన్ శోభాయాత్ర, చెక్క భజన, కోలాటము ఆకర్షించబోతున్నాయని కొనియాడారు
టేకూరి.నాగేష్ సింగపూర్ నుంచి అన్ని కార్యక్రమాలను పరివీక్షచదము & స్వామి వారి సేవ భ్యాగ్యం కావడం చాలా ఆనందం గా ఉందిని కొనియాడారు.
రాజకీయాలకు అతీతంగా అందరూ స్వామి వారి సేవలో పాల్గోనాలని, ముఖ్యం వెంపెంట చుట్టుపక్కల గ్రామాలు, పాములపాడు మడలంలోనీ, అన్ని గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ఆహ్వానిస్తున్నాం అని అన్నారు.
ఈ దివ్య పునఃప్రతిష్ఠా మహోత్సవానికిమీరు, మీ కుటుంబ సభ్యులతో సహా విచ్చేసి శ్రీ సీతారామచంద్ర హనుమాన్ స్వామివారి దివ్య ఆశీస్సులు పొందవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామనీ అన్నారు.

# రైతు కన్నీరు పెడుతున్నా.. కనికరించని శ్రీ చైతన్య

### కాట్ కోసం రూ.50 వేల డిమాండ్

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం


### ఫీజుల దోపిడీని అరికట్టాలి

### జిల్లా కలెక్టర్‌కు ఏఐఎస్బీ వినతి

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల కోసం విద్యార్థి తల్లిదండ్రులను వేధిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు ఏఐఎస్బి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

**నిబంధనలు పాటించకుండా పాఠశాలలు నడుపుతున్నారు**

ఈ సందర్భంగా ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పాఠశాలలు



నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థి తల్లిదండ్రులు మభ్యపెట్టి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ముందుగా విద్యార్థులకు కాట్ కావాలంటే ముందుగానే మా శ్రీ చైతన్య విద్యాసంస్థలకు 50 వేల రూపాయలు చెల్లించాలని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాలు లేక సరైన పంటలు పండక అరకొరకుగా పండిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు లేక అనంతపురం రైతులు, ప్రజానికం అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు మాత్రం మీ రైతు కష్టాలు మీ బాధలు మాకు అవసరం లేదు రూ. 50 వేల రూపాయలు ముందుగానే ఫీజు చెల్లిస్తానే మీకు కాట్ ఇస్తాం అంటూ విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

**నూతన భవనాలకు షిఫ్టింగ్ పర్మిషన్ ఇవ్వడం ఏంటి**

రైతు కన్నీరు పెట్టుకున్నా శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం మాత్రం విద్యా సంవత్సరం ప్రారంభం కాకనే రూ. 50 వేలు ఫీజు కట్టాలని విద్యార్థి తల్లిదండ్రులను వేధిస్తున్నారు. అటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నగర శివారులో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతనంగా నిర్మిస్తున్న భవనాలు ఇంకా పనులు జరుగుతున్నప్పటికి ఆ భవనాలకు విద్యాశాఖ అధికారులు షిఫ్టింగ్ పర్మిషన్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.ఆ భవనాలు పూర్తికాకముందే షిఫ్టింగ్ పర్మిషన్ ఇవ్వచ్చా అని వారు విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వ నిబంధనలు పాటించినటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని, జిల్లాలో ఉన్న ప్రజానీకాన్ని విద్యార్థులని శ్రీ చైతన్య విద్యా మాఫియా నుండి కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించేందుకు వచ్చిన వారిలో పృద్వితో పాటు ఏఐఎస్బి నగర అధ్యక్షుడు ఇంతియాజ్, నగర ప్రధాన కార్యదర్శి గౌతమ్, మనోజ్ చందు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ గ్రీవెన్సులను బియాండ్ లోగా పరిష్కరించండి

### ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన 313 దరఖాస్తుల -జిల్లా కలెక్టర్



**నంద్యాల బ్యూరో, జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించి దరఖాస్తులను నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధి లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి, శాఖల మధ్య సమన్వయంతో లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 10 నుంచి 19 వరకు ప్రభుత్వం ప్రత్యేక థీమ్‌లతో నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా జూన్ 13న జిల్లాలో "బంగారు కుటుంబం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 వేల మంది పాల్గొనేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్య ప్రణాళికాధికారి (సీపీఓ)ను నోడల్ అధికారిగా నియమించినట్లు పేర్కొంటూ, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. అలాగే జూన్ 10 నుంచి 20 వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఔట్‌రీచ్ కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని



సూచించారు. లబ్ధిదారుల అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకమైన 'తల్లికి వందనం'కు సంబంధించిన సమస్యల పరిష్కారంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చోటుచేసుకోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గడువు దాటిన (బియాండ్ ఎస్ఎల్ఏ) ఫిర్యాదులను అత్యవసరంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పొడిగింపులు ఉండవని తెలిపారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్సులను తక్షణమే పరిష్కరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను క్లియర్ చేయాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ కేసులను వెంటనే పరిష్కరించని అధికారులపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రీ-ఓపెన్ కేసులను వచ్చే సోమవారం నాటికి పూర్తిగా క్లియర్ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో విఫలమయ్యే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వివిధ అభివృద్ధి పనుల అమలులో శాఖల మధ్య సమన్వయ లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో అధికారులు సున్నితంగా



స్పందిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అక్షరాంధ్ర, యోగాంధ్ర, యూనిఫైడ్ ఫ్యామిలీ డేటా అప్‌డేట్, స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డు తదితర కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులు**

1) మిడ్తూరు మండలం, తలముడిపి గ్రామానికి చెందిన బి. చిన్నస్వామి తనకు సర్వే నెం.273లో 2.75 ఎకరాల భూమి ఉందని పేర్కొంటూ, ఆ భూమికి పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

2) రుద్రవరం మండలం, ముత్తలూరు గ్రామానికి చెందిన సంగ రామసుబ్బయ్య తనకు చెందిన వ్యవసాయ భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదైందని, సంబంధిత రికార్డులను పరిశీలించి సవరణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3) సిరివెళ్ల మండలానికి చెందిన జి. నారాయణ తనకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ప్రయోజనం అందలేదని పేర్కొంటూ, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

# ఎస్కేయూ వీసీకి ఘన సన్మానం

### వీసీని కలిసిన సమాచార హక్కు సంఘం నేతలు

### ఎస్కేయూ అభివృద్ధికి సహకారం అందిస్తాం -నూతన వీసీ డా. ఎన్.వి.కె. జ్యోతి కుమార్

**అనంతపురం ఎస్కేయూ, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి (ఎస్కేయూ) నూతనంగా నియమితులైన వైస్ ఛాన్సలర్ డా. ఎన్.వి.కె. జ్యోతి కుమార్‌ను సోమవారం సమాచార హక్కు పరిరక్షణ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విశ్వవిద్యాలయానికి వెళ్లిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ. హొన్నూరప్ప, ఉపాధ్యక్షుడు డాక్టర్ అంకె రామలింగమయ్యలు వీసీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయం విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, పరిశోధనాభివృద్ధి తదితర



అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా వీసీ డా. జ్యోతి కుమార్ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ ప్రాధాన్యతలను వివరించగా, సమాచార హక్కు పరిరక్షణ సంఘం ప్రతినిధులు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వీసీతో కలిసి తేనీరు సేవిస్తూ పలు సమకాలీన అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి నూతన వీసీ నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ సంఘం ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎక్మో చికిత్సలో ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిన హైదరాబాద్ యశోద హాస్పిటల్

**ప్లాటినం సర్టిఫైడ్ ఎక్మో సెంటర్‌గా దేశంలోనే ప్రత్యేకత -కర్నూలులో అవగాహన కల్పించిన డాక్టర్ నిషాంత్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**
ప్రపంచ స్థాయి ట్రాన్స్‌ప్లాంట్ కేర్, ఎయిర్ అంబులెన్స్ సేవల్లో భారతదేశంలోనే ఏకైక ప్లాటినం సర్టిఫైడ్ ఎక్మో సెంటర్‌గా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ నిలిచిందని ఐసియూ నిపుణుడు డాక్టర్ నిషాంత్ తెలిపారు.కర్నూలులోని శివసాయి పాలిక్లినిక్‌లో ఎక్మో చికిత్సపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎక్మో చికిత్స విధానంపై వివరించారు. గుండె, ఊపిరితిత్తులు




సరిగా పనిచేయని అత్యంత సంక్లిష్ట పరిస్థితుల్లో ఎక్మో మిషన్ ద్వారా తాత్కాలికంగా అవయవాల పనితీరును భర్తీ చేసి రోగి ప్రాణాలను కాపాడవచ్చని ఆయన పేర్కొన్నారు.రోగి పూర్తిగా కోలుకునే వరకు లైఫ్ సపోర్ట్ అందించడంలో ఎక్మో కీలక పాత్ర పోషిస్తుందని, యశోద హాస్పిటల్స్‌లో ఈ ఆధునిక చికిత్సను అత్యున్నత ప్రమాణాలతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా పనిచేసే ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ నుంచి లైఫ్ సపోర్ట్ ఎక్సలెన్స్ కోసం యశోద హాస్పిటల్స్‌కు ప్లాటినం అవార్డు రావడం గర్వకారణమని ఆయన అన్నారు.ఎక్మో అనేది ఆధునిక వైద్యంలో అత్యంత సంక్లిష్టమైన లైఫ్ సపోర్ట్ థెరపీలలో ఒకటని డాక్టర్ నిషాంత్ వివరించారు

# హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలి

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి -గుత్తిలో రెవెన్యూ ఉద్యోగుల నిరసన



**అనంతపురం (గుత్తి) క్రైమ్, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు జిల్లాలో పని ఒత్తిడి వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని, ఆయన మృతికి కారణమైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గుత్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మృతి చెందిన హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఈ సందర్భంగా ఉద్యోగులు నినాదాలు చేశారు.

**హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి**

ఈ సందర్భంగా సంఘం నాయకుడు బాలరాజ్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులపై రోజురోజుకు పని ఒత్తిడి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకుల పై ఉన్న అదనపు పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సుధాకర్ రెడ్డి, సురేంద్ర,శ్రీనివాసులు, రంగస్వామి, వెంకటరాముడు, ఆంజనేయులు, బాలరాజు, రాఘవ, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆలయ భూముల కౌలు వేళాలు



**బండి ఆత్మకూరు, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఆలయ భూముల కౌలు వేళాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు మండలంలోని సంత జుటూరు గ్రామంలో ఆలయ అధికారులు మాన్యం భూములకు బహిరంగ కౌలు వేళాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నాగ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి నాగప్రసాద్ స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో కౌలు వేలం నిర్వహించారు. ఆలయాల ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి పర్యవేక్షణ అధికారిగా హాజరయ్యారు. సుమారు 46.96 ఎకరాల మాన్యం భూమికి బహిరంగ కౌలు వేలం నిర్వహించగా రూ 7.80 లక్షలకు రైతులు ఒక ఏడాది కౌలుకు దక్కించుకున్నారు. కాగా గత ఏడాది ఇదే పొలానికి రూ 7.70 లక్షలు వచ్చినట్లు ఈవో తెలిపారు. గత ఏడాది కంటే ప్రస్తుత ఏడాది రూ పది ఆదాయం పెరిగినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముమ్మడి నాగేంద్ర రెడ్డి, ఆలయ అర్చకులు గౌతం సుబ్రమణ్య కుమార్ శర్మ, గ్రామ కమిటీ సభ్యులు నాగిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారుల పరిశుభ్రతకు
# ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి

### కమిషనర్ చల్లా ఓబులేసు
### నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల పరిశీలన

### గుత్తి పెట్రోల్ బంక్, చెన్నమ్మ సర్కిల్ సహా ప్రాంతాల్లో తనిఖీలు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**కర్నూలు నగరంలో నిత్యం జనరద్దీ ఎక్కువగా ఉండే ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆయన సుంకేసుల రోడ్డు, సంతోష్‌నగర్, వెంకటరమణ కాలనీ, బళ్లారి చౌరస్తా, చెన్నమ్మ సర్కిల్, కృష్ణానగర్, గుత్తి పెట్రోల్ బంక్, షరీన్‌నగర్, వై జంక్షన్, అశోక్‌నగర్, చిదంబరరావు వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అలాగే పరిమళనగర్ అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారులు, నదీ తీర ప్రాంతాల్లో పరిశుభ్రతపై మరింత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను సమన్వయంతో వేగంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎన్ఆర్ పేటలోని నగరపాలక పాత కార్యాలయాన్ని పరిశీలించిన కమిషనర్, ఈ ఏడాది చివరినాటికి పనులు పూర్తి చేయాలని గుత్తేదారుడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుర్మయ్య, శివశంకర్, ఏ. శ్రీనివాసులు, ఎంజల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందర్భంగా మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం

### బ్రెయిన్ ట్యూమర్‌పై భయం వద్దు -త్వరిత నిర్ధారణతో సమర్థవంతమైన చికిత్స సాధ్యం
### : న్యూరో సర్జన్ డా. విశ్వక్ కుమార్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందర్భంగా కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో బ్రెయిన్ ట్యూమర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ విశ్వక్ కుమార్ బ్రెయిన్ ట్యూమర్ కారణాలు, లక్షణాలు, చికిత్స విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మెడికవర్ హాస్పిటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బ్రెయిన్ ట్యూమర్‌పై అవగాహన పెంచడం ద్వారా రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలవడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బ్రెయిన్ ట్యూమర్ ఎందుకు వస్తుంది, వచ్చినప్పుడు ఎలాంటి చికిత్స తీసుకోవాలి, అలాగే రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. బ్రెయిన్ ట్యూమర్ అనగానే భయపడాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద కూడా శస్త్రచికిత్సలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎవరికి అయినా అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి, వాంతులు, ఫిట్స్ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. బ్రెయిన్ ట్యూమర్‌ను ప్రారంభ దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే తక్కువ ఖర్చుతోనే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని ఆయన చెప్పారు. మెడికవర్ హాస్పిటల్‌లో బ్రెయిన్ ట్యూమర్‌కు అధునాతన చికిత్సలు అందిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వక్ కుమార్‌తో పాటు మెడికవర్ హాస్పిటల్ హెడ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

## ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)** ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని, జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం న్యాయ సేవాధికార సంస్థ సమావేశ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ ఆహారం సురక్షితంగా ఉండటం ప్రతి మనిషి ఆరోగ్యానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. కలుషిత ఆహారం అనేక రకాల వ్యాధులకు కారణమవుతుందని ఆయన హెచ్చరించారు. ఆహార తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయంలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే ప్రతి వ్యక్తి ఆహార భద్రతా ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరామకృష్ణ రావు మాట్లాడుతూ పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు తప్పనిసరిగా సురక్షితమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ మాట్లాడుతూ గడువు ముగిసిన ఆహార పదార్థాలను ఉపయోగించరాదని, పండ్లు మరియు కూరగాయలను శుభ్రంగా కడిగి వినియోగించాలని తెలిపారు. అలాగే తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆహార వ్యర్థాలను తగ్గించడం కూడా ఆహార భద్రతలో భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆహార భద్రత ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ఆహార భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆహార నాణ్యతను నిర్ధారించడం ప్రతి వ్యాపారి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవ ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ప్యానల్ అడ్వకేట్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

### ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి




**చిప్పగిరి, జూన్, 8,( రిపబ్లిక్ న్యూస్)**
ఆలూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, దుర్మార్గ, అరాచక, మాఫియా పాలన కొనసాగుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని విస్మరించి ప్రచార రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, రైతులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ నియామకాల వ్యవహారంలో జరిగిన అక్రమాలపై తాము ఆధారాలతో సహా ప్రశ్నించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ అంశాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత చర్చకు దారితీస్తామని తెలిపారు. తమ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూర్చాయని, ప్రతి నెలా అర్హుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ అయ్యేదని గుర్తుచేశారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి కనిపించడం లేదని, సంక్షేమ పథకాల అమలులో స్పష్టమైన వెనుకడుగు పడిందని ఆరోపించారు. డ్వాక్రా మహిళలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, పేద వర్గాలు ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. ఆరోగ్యం, విద్య వంటి కీలక రంగాల్లో ప్రభుత్వ సహకారం తగ్గిపోయిందని, ప్రజా సమస్యలపై నిర్లక్ష్య వైఖరి కొనసాగుతోందని విమర్శించారు. మెగా డీఎస్సీ అంశంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించిన విరుపాక్షి, వైఎస్సార్సీపీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ పథకాల పునరుద్ధరణ, నిరుద్యోగ యువతకు న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# అగ్రి ల్యాబ్ తరలింపు సమంజసం కాదు

### ఆలూరు ఎమ్మెల్యే శ్రీ బుసినే విరుపాక్షి




**చిప్పగిరి జూన్, 8, (రిపబ్లిక్ న్యూస్)**
ఆలూరు మార్కెట్ యార్డ్‌లి నందు అగ్రి ల్యాబ్ ఆలూరు నుండి ఆధోనికి తరలింపు సమంజసం కాదని నాయకులు కార్యకర్తలతో కలిసి మీడియా ప్రతినిధులతో ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు, సమావేశంలోమాట్లాడుతూ గత మా ప్రభుత్వంలో మా నాయకుడు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మరియు వ్యవసాయ అనుసంధానానికి ఉపయోగపడే విధంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పేరుతో అగ్రి ల్యాబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ,
మా ఆలూరు నియోజకవర్గం ఒక అగ్రి ల్యాబ్ ను కేటాయించి 1.50 కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్మించిన భవనాన్ని 2021 జూలై 8 న ప్రారంభించడం జరిగింది. మా ఆలూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం అని ముఖ్యంగా మా నియోజకవర్గ రైతులు వర్షా ధారం పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు అని. కావున రైతుల యొక్క క్షేమం కొరకు వ్యవసాయ లాభసాటి కోసం వైయస్ జగన్మోహన్ అగ్రి ల్యాబ్ ను ఆలూరు నియోజకవర్గానికి కేటాయిస్తే అధికారంలోకి వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఈ అగ్రి ల్యాబ్ ను ఆలూరు నుండి ఆధోనికి తరలిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని.
నేను మీడియా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కూటమి ప్రభుత్వాన్ని అధికారులను అడుగుతున్నా ఎందుకు ఆలూరు లో ఉన్న అగ్రి ల్యాబ్ ను ఆదోని కి తరలిస్తున్నారు. ఎందుకు తరలిస్తున్నారో నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాలని,
ఆలూరు నుండి ఆధోని కి ఈ అగ్రి ల్యాబ్ తరలి పోకుండా వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని
లేదంటే నియోజకవర్గ రైతు లందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతానని తెలిపారు,
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు అభిమానులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అరుదైన ప్యాంక్రియాస్ ట్యూమర్‌కు విజయవంతమైన విపుల్ శస్త్రచికిత్స

### ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా ఉచితంగా చికిత్స 18 రోజుల్లో కోలుకుని డిశ్చార్జ్ అయిన 18 ఏళ్ల యువతి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**
కర్నూలు నగరంలోని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జనరల్ సర్జరీ ఆరవ యూనిట్ వైద్య బృందం అత్యంత అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్‌కు విజయవంతంగా విపుల్ శస్త్రచికిత్స నిర్వహించి రోగిని కాపాడారు. 18 సంవత్సరాల యువతి కడుపు నొప్పితో ఈ ఏడాది మే 9న ఆసుపత్రిలో చేరగా, జనరల్ సర్జరీ ఆరవ యూనిట్ హెచ్ఓడి డా. జయరాం ఆధ్వర్యంలో కేసును సమగ్రంగా పరిశీలించారు. వివిధ పరీక్షల అనంతరం ప్యాంక్రియాస్ తల భాగంలో కనిపించే అరుదైన సాలిడ్ సూడోప్యాపిల్లరీ ఎపిథీలియల్ నియోప్లాసం గా నిర్ధారించారు. తరువాత సుమారు ఆరు గంటల పాటు కొనసాగిన అత్యంత క్లిష్టమైన విపుల్ ప్రొసీజర్‌ను వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. ఇందులో ప్యాంక్రియాటిక్ గ్యాస్ట్రోస్టమి సహా కీలక శస్త్రచికిత్సలు చేపట్టారు. శస్త్రచికిత్స అనంతరం రోగి వైద్యుల పర్యవేక్షణలో క్రమంగా కోలుకుని, సాధారణ ఆహారం తీసుకునే స్థితికి చేరుకుంది. మొత్తం 18 రోజుల చికిత్స అనంతరం సోమవారం ఆమెను డిశ్చార్జ్ చేశారు.
ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్, అదనపు డీఎంఈ డా. కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ తరహా అరుదైన శస్త్రచికిత్స ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.20 లక్షలకు పైగా ఖర్చవుతుందని, అయితే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పూర్తిగా ఉచితంగా నిర్వహించడం ప్రభుత్వ ఆసుపత్రుల సామర్థ్యాన్ని చూపుతుందని తెలిపారు. వైద్యులు మాట్లాడుతూ సాలిడ్ సూడోప్యాపిల్లరీ ఎపిథీలియల్ నియోప్లాసం అనేది అత్యంత అరుదుగా కనిపించే ట్యూమర్ అని, సర్జికల్ ఆంకాలజీ, అనస్థీషియా, రేడియాలజీ, ఎండోక్రినాలజీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో ఈ శస్త్రచికిత్స విజయవంతమైందని వివరించారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో డా. జంగా జయరాం, డా. రామ్ శివ నాయక్, డా. చైతన్య వాణి, డా. బిసన్న, డా. విజయ శంకర్, డా. జగన్ మోహన్ రెడ్డి, డా. దీప్తి, డా. మీనా, డా. రాథోడ్, డా. జగదీష్, డా. చంద్రకాంత్, డా. ప్రీతి, డా. గౌస్ తదితరులు పాల్గొన్నారు. థియేటర్ సిబ్బంది మరియు నర్సింగ్ సిబ్బంది సహకారం కూడా కీలకంగా నిలిచింది.



ఈ సందర్భంగా రోగి బంధువులు వైద్యులను సన్మానిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్, వైస్ ప్రిన్సిపల్ డా. హరి చరణ్, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. సి.ఎస్.కే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందన చట్టపరంగా న్యాయం చేస్తాం

### : ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

### కర్నూలు జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 112 ఫిర్యాదులు స్వీకరణ




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**
కర్నూలు జిల్లా కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎస్పీ స్వయంగా స్వీకరించి, బాధితులతో మాట్లాడి వారి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి.
ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరంగా విచారణ జరిపి తక్షణ పరిష్కారం చేయాలని ఆదేశించారు.
**ప్రధాన ఫిర్యాదుల వివరాలు:**ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి ఇద్దరు మహిళలు రూ.3 లక్షలు మోసం చేసినట్లు పత్తికొండకు చెందిన షేకమ్మ ఫిర్యాదు చేశారు.
గ్రామంలో సుమారు 40 మంది వద్ద లక్షల రూపాయలు అప్పులు తీసుకుని తిరిగి చెల్లించకుండా మోసం చేస్తున్నాడని జి. సింగవరం గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి రూ.6 లక్షలు తీసుకుని మోసం చేశారని కర్నూలు శ్రీరామనగర్‌కు చెందిన చిన్నపుల్లయ్య ఫిర్యాదు చేశారు.
మిరప పంటకు సంబంధించిన రూ.7 లక్షలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెద్దకోట్టాల గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ ఫిర్యాదు చేశారు. తప్పుడు ఆరోపణలతో బెదిరింపులు చేస్తూ డబ్బు వసూలు చేస్తున్నారని పెద్దకడబూరు మండలానికి చెందిన పరమేష్ ఫిర్యాదు చేశారు.
పొలాలపై రుణాలు, ఇళ్ల అమ్మకాలు పేరుతో సుమారు రూ.5 కోట్ల వరకు మోసం జరిగిందని తుగ్గలి మండలానికి చెందిన లాలప్ప ఫిర్యాదు చేశారు.
ఉద్యోగం ఇప్పిస్తామని రూ.80 వేలు తీసుకుని మోసం చేశారని దిన్నె దేవరపాడు గ్రామానికి చెందిన మద్దిలేటి ఫిర్యాదు చేశారు. ఫ్లాట్ పత్రాలు తీసుకుని రుణాలు తీసుకొని మోసం చేశారని ఎమ్మిగనూరు మండలానికి చెందిన ఈరన్న ఫిర్యాదు చేశారు.
**ఎస్పీ హామీ:**అన్ని ఫిర్యాదులపై చట్టప్రకారం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, రామయ్య నాయుడు, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో కర్నూలు జిల్లాకు భారీ పెట్టుబడులు

## యువతకు ఉద్యోగావకాశాలు: మంత్రి టీజీ భరత్ గుప్తా

**రిలయన్స్, జైరాజ్ ఇస్పాత్ విస్తరణలతో వేలాది ఉద్యోగాలు -కర్నూలు అభివృద్ధికి కొత్త దశ ప్రారంభమైందని వ్యాఖ్య**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**
రెండేళ్లలో కర్నూలు జిల్లా గణనీయమైన అభివృద్ధి సాధించిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని బి క్యాంప్‌లో గల కాపు భవన్ వద్ద కర్నూలు నగర తెలగ కాపు బలిజ సేవా సంఘం నిర్వహించిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారికి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లుకు గత రెండేళ్లలో భారీగా పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. తొలుత రూ. 2,500 కోట్లుగా అంచనా వేసిన రిలయన్స్ ప్రాజెక్టు ఇప్పుడు రూ. 6,000 కోట్లకు పైగా విస్తరించిందని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. అదనంగా మరో రూ. 3,000 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ మరిన్ని విస్తరణలకు ముందుకొచ్చిందని వెల్లడించారు.
గత ప్రభుత్వంలో ఓర్వకల్లుకు అవసరమైన వాటర్ లైన్ కూడా తీసుకురాలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటి లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీ గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని కోట్ల రూపాయల నష్టం చవిచూసిందని మంత్రి అన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంపై నమ్మకంతో కంపెనీ రూ. 6,000 కోట్లతో విస్తరణకు ముందుకు వచ్చిందని చెప్పారు.
రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నిరంతరం ఈ అంశంపై సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇంజినీరింగ్ కాలేజీలతో కలిసి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.
అవినీతి రహిత పాలన తమ ప్రభుత్వ లక్ష్యమని, కర్నూలు ప్రజలు మంచి నాయకత్వాన్ని గుర్తించాలని మంత్రి పేర్కొన్నారు. నగరంలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాపు నాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జా రామకృష్ణ, వార్డు ఇంచార్జి శ్రీధర్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్, బలిజ సంఘ నాయకులు సోమశేఖర్, స్వామి రెడ్డి, విజయ భాస్కర్, సాంబశివ, ఆదర్శ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు విత్తనాలు 90% సబ్సిడీతో ఇవ్వాలి

### రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్,సిపిఐ మండల కార్యదర్శి ఏ రమేష్



**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారంరోజు ఏపీ రైతు సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఓరకల్ మండలంలో అగ్రికల్చర్ ఏవో మధుమతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి కె.సుధాకర్ సిపిఐ మండల కార్యదర్శి ఏ.రమేష్ లు మాట్లాడుతూ రైతులకు ఎరువులు విత్తనాలు 90% సబ్సిడీతో ఇవ్వాలి. అదే విధంగా ఓర్వకల్లు మండలంలో నకిలీ విత్తనాలు అరికట్టాలి. రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కౌలు రైతులకు బ్యాంకు లోన్లు కూడా ఇవ్వాలి. పంట ఉచిత బీమా చేయించాలి. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గ్రామ సిపిఐ నాయకులు ఆవుల రాజు కొంతలపాడు సిపిఐ నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఓర్వకల్లు మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు ఏఐ స్కీనింగ్ శిక్షణ కార్యక్రమం




**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజు ఓర్వకల్లు మండలంలో అంగన్వాడీ టీచర్లకు 0to6 సంవత్సరాల పిల్లలను సర్వే చేసి పిల్లల శారీరక, మానసిక అభివృద్ధిలో ఏ స్థితిలో ఉన్నారు,అని గుర్తించటానికి అంగన్వాడీ టీచర్లకు AI screening training కస్తూరిబా స్కూల్ నందు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ICDS ఆధ్వర్యంలో జరగడం ICDS సూపర్వైజర్ కె. రాజ్యలక్ష్మి, హుసేనాపురం హెల్త్ ఆఫీసర్ రేఖ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది.

# కర్నూలులో 576 టిడ్కో గృహాల పంపిణీ

**పేదల సొంతింటి కల సాకారం -లబ్ధిదారులు వెంటనే నివాసం ఏర్పాటు చేసుకోవాలి**

**మంత్రి టి.జి. భరత్ గుప్త, కలెక్టర్ డా. ఎ. సిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**
పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్త పేర్కొన్నారు. కర్నూలు నగరం సమీపంలోని జగన్నాథగట్టు ప్రాంతంలోని టిడ్కో గృహ సముదాయంలో 576 గృహాలను లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ప్రారంభించిన పదివేల గృహాల ప్రాజెక్టు మధ్యలో నిలిచిపోయిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతమై ఇప్పటికే 2,500 గృహాలు పూర్తి చేసి అప్పగించామని తెలిపారు. ఈరోజు మరో 576 గృహాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇందులో కర్నూలు అసెంబ్లీ పరిధిలోని 350 గృహాలు ఉన్నాయని చెప్పారు. లబ్ధిదారులు వెంటనే గృహాల్లో నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన, నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపడతామని తెలిపారు. అదేవిధంగా పోలీస్ అవుట్‌పోస్ట్, రోడ్డు సూచికలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమీపంలో ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల అభివృద్ధి జరగనుందని, దాంతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.
జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి మాట్లాడుతూ ఇప్పటికే 10 వేల గృహాల్లో 2,500 ఇళ్లను పంపిణీ చేశామని, ఇప్పుడు మరో 576 గృహాలు అందజేశామని తెలిపారు. ఈ గృహ సముదాయం భవిష్యత్తులో 4050 వేల మంది నివసించే పెద్ద పట్టణంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. తాగునీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, ఫెయిర్ ప్రైస్ షాపులు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్సు సౌకర్యం వంటి సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కలెక్టర్ గృహ రుణాలపై బ్యాంకులు ఒత్తిడి చేస్తున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం ఇప్పటికే సుమారు రూ. 14 కోట్ల వడ్డీ భారం భరించిందని తెలిపారు. లబ్ధిదారులు క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించాలని సూచించారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి టి.జి. భరత్ ప్రత్యేక చొరవతోనే టిడ్కో గృహాల పంపిణీ వేగంగా జరుగుతోందని అన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతంలో భారీ పెట్టుబడులు వస్తున్నాయని, వేలాది ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. కర్నూలు అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశిస్తోందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేశ్, టిడ్కో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇంటి తాళాలు, స్వాధీన పత్రాలు అందజేశారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన వైఎస్సార్సీపీ పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి





**కల్లూరు ప్రతినిధి, జూన్ 8(రిపబ్లిక్ న్యూస్)**కల్లూరు మండలం మార్కాపురం గ్రామానికి చెందిన కురువ మల్లికార్జున మరియు వాల అన్న కుమార్తె కురువ మంజుల ఇంటర్మీడియట్ సిట్ కోసం వెల్దుర్తికి వెళ్ళు ప్రయాణంలో చెట్లమల్లాపురం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం గడివేముల మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు బాలచిన్ని బావమరిది, కుమ్మరి మాచెర్ల నందికొట్కూరుకు బైక్‌పై వెళ్తుండగా ఆటో ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో గాయపడి కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను కూడా కాటసాని రామభూపాల్ రెడ్డి పరామర్శించారు. వైద్యులను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న కాటసాని రామభూపాల్ రెడ్డి, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను కోరారు

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ వినూత్న నిరసన



**అనంతపురం/ గుంతకల్, జూన్ 08(రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లాలోని గుంతకల్లులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినూత్న నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి నాయకత్వం వహించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చోటుచేసుకున్న అరాచకాలు, దౌర్జన్యాలకు నిరసనగా నల్ల బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ పాలనలోని వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరును వివరించేందుకు ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సామాన్యులకు భారంగా అవుతున్న వంట గ్యాస్ ధర లను తక్షణం రద్దు చేయాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ నగర సహాయ దంభోళంశ్రీనివాసరావు డిమాండ్**






**కర్నూలు ప్రతినిధి, జూన్ 8(రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా జూన్ 9న రాస్తారోకో ను ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ,వీధి,వీధులు తిరుగుతూ అనంతరంసూర్యనారాయణ స్వామి గుడి కర్నూలు టు బెంగళూరు ఫ్లై ఓవర్ (గుత్తి పెట్రోల్ బంక్ ) వద్ద సిపిఐ నగర సమితిఆధ్వర్యాన గ్యాస్ బండ మోస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు మాట్లాడుతూ.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఎడాపెడా గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. యుద్ధాన్ని సాకుగా చూపి చమురు ధరలను ఇప్పటికే భారీగా పెంచేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ పై రూ. 8 పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు,కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పై సుమారు రూ. 1300 పెంచేసిందన్నారు. తాజాగా ఎల్ పి జి గ్యాస్ ధర ను రూ. 29 పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు.మన కళ్ళ ముందర మనరాష్ట్రంలో ,కేజీ బేసిన్,కృష్ణా, గోదావరి నదులలో లభ్యమవుతున్న గ్యాస్ నిక్షేపాలను రిలయన్స్ కంపెనీ గుజరాత్, మహారాష్ట్రలకు తరలించుకుపోవడం దారుణము కనుక ప్రజలందరూ ఏకమై రేపు జరుగు ప్రస్తారోకో ను జయప్రదం చేయాలని అన్నారు,కార్యక్రమంలో పార్టీ నాయకులుచీ ఆంజనేయులు నాగరాజు రబియా గిడ్డయ్య చారి మల్లేశ్వరి గౌరీ సులోచన రమణ నబిసా మద్దిలేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్ సీజన్ రైతుల సమస్యలను తక్షణమే పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం


### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు



**కల్లూరు ప్రతినిధి, జూన్ 8(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండలం సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి బి బి రాముడు మరియు మండలంలోని రైతులతో కలిసి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఖరీఫ్ సీజన్ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం. ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఖఊఎం కల్లూరు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని రైతాంగం ఖరీఫ్ సీజన్ సందర్భంగా అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, సాగునీరు, విద్యుత్ సరఫరా, పంటల బీమా, గిట్టుబాటు ధర వంటి అంశాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతుమా ప్రధాన డిమాండ్లు
ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు తగినంతగా రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలి.
నాణ్యమైన విత్తనాలు, న్యానతలేని పురుగుమందుల విక్రయాలను అరికట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.రైతు భరోసా కేంద్రాల ద్వారా అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్లను సకాలంలోఅందించాలి.చెరువులు, కాలువలను మరమ్మత్తు చేసి సాగునీటిని విడుదల చేయాలి.వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా కల్పించాలి.
ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలి.
పంటల బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.రైతు రుణాలపై ఉపశమనం కల్పించాలి.రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.
గ్రామ స్థాయిలో ప్రత్యేక రైతు సమస్యల పరిష్కార శిబిరాలు నిర్వహించాలి.పై డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు పుల్లన్న, భాష,బోయ సుంకులయ్య, వెంకటస్వామి రైతులు పాల్గొన్నారు

# ఓర్వకల్లు మండల కేంద్రంలో ఎరువుల డీలర్లలతో సమావేశం

### ఓర్వకల్లు మండల వ్యవసాయ అధికారి మధుమతి



**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 8(రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజు ఓర్వకల్లు మండల వ్యవసాయ అధికారి మధుమతి మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలోని ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు, గుంటూరు వారి ఆదేశాల మేరకు యూరియా మరియు డీఏపీ (ణూూా) ఎరువులను తప్పనిసరిగా APAIMS 2.0 యాప్ ద్వారానే విక్రయించాలనే విషయాన్ని సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది. ఈ యాప్‌లో రైతుల పంట వివరాలు, భూమి వివరాలు స్పష్టంగా కనిపిస్తాయి.
పంటల వివరాల ఆధారంగా యూరియా, డీఏపీ ఎరువుల మోతాదు (బ్యాగుల రూపంలో) యాప్‌లో సూచించబడుతుంది. ఒక రైతుకు 3 లేదా 3 కంటే తక్కువ బ్యాగులు చూపిస్తే, ఒకేసారి అన్ని బ్యాగులు ఇవ్వాలి. 3 కంటే ఎక్కువ బ్యాగులు ఉంటే, వాటిని విభజన పద్ధతిలో (రాజూశ్రీఖ్ ఎవ్ష్ట్రశీః) ఇవ్వాలి.
డీఏపీ విషయంలో ఎకరాకు 1 బ్యాగు మాత్రమే ఇవ్వాలి. అలాగే APAIMS 2.0 యాప్‌లో వచ్చిన సిఫార్సుల ప్రకారం ఒక లావాదేవీలో గరిష్ఠంగా 10 బ్యాగులు మాత్రమే రైతుకు ఇవ్వవచ్చు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. CCRC పంట రుణాల విషయమై,కౌలు రైతులు (Tenant Farmers) వారికి జారీ చేసిన జజ=జ కార్డుల ఆధారంగా బ్యాంకు రుణాలు పొందవచ్చు. అయితే, ఆ సర్వే నంబర్‌పై భూ యజమాని రుణం దరఖాస్తు చేయకూడదు. భూ యజమాని రుణం దరఖాస్తు చేయని పక్షంలోనే, ఆ సర్వే నంబర్‌పై కౌలు రైతులు బ్యాంకు రుణాలు పొందే అవకాశం ఉంటుంది.

# కర్నూలు జిల్లాలో ఎరువుల పంపిణీ ప్రక్రియపై జిల్లా వ్యవసాయ అధికారి సమీక్ష

### మానా గ్రోమోర్ సెంటర్, రైతు సేవా కేంద్రాల తనిఖీ - ఏపి ఏఐఎంఎస్ యాప్ అమలుతో పారదర్శక ఎరువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**

కర్నూలు జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పి.ఎల్. వరలక్ష్మి తెలిపారు. ఆమె కర్నూలు మండలంలోని మానా గ్రోమోర్ సెంటర్, శివ రామకృష్ణ ఫెర్టిలైజర్స్‌తో పాటు కల్లూరు మండలంలోని లక్ష్మీపురం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఎరువుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. సందర్శన సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయాల నమోదు, రైతుల బుకింగ్ ప్రక్రియ, అలాగే ఏపీఐఎంఎస్ యాప్ అమలు తీరును ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆధార్ ఆధారిత ఎరువుల బుకింగ్ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో సంపూర్ణ పారదర్శకత, జవాబుదారీతనం సాధ్యమవుతోందని తెలిపారు.





రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకులు, పిఏసిఎస్ సిబ్బంది, లైసెన్స్ పొందిన రిటైల్ డీలర్లు రైతుల భూ వివరాలను ధృవీకరించి ఏపీ ఏఐఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రైతులు తమ ఆధార్ నంబర్ ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకుని అవసరమైన ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందని వివరించారు.

అలాగే రైతులు తమకు అనుకూలమైన విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసుకుని అక్కడ నుంచే ఎరువులు పొందవచ్చని ఆమె తెలిపారు. అన్ని రిటైల్ ఎరువుల డీలర్లు తప్పనిసరిగా ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే విక్రయాలు నిర్వహించాలని, ఆధార్ ధృవీకరణ అనంతరం ఓటిపి ఆధారంగా మాత్రమే విక్రయాలు జరగాలని స్పష్టం చేశారు. మాన్యువల్ విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని ఆమె హెచ్చరించారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు, డీలర్లు, పిఏసిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సందర్శనలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల నమోదు పత్రాలు, ఏపీ ఏఐఎంఎస్ పోర్టల్ వివరాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లాలో యూరియా, డీఏపీ తదితర ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు. ఎరువుల కొరత లేదని, అవసరమైన మేరకు నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, పిఏసిఎస్ ప్రతినిధులు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు

# తుంపర్తి కాలనీ అభివృద్ధికి సహకరించండి

### రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర విజ్ఞప్తి -మంత్రి, జిల్లా కలెక్టర్ కు ఆర్ఎస్‌పీ వినతిపత్రం

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**



శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని తుంపర్తి కాలనీలో నెలకొన్న ప్రజా ప్రాథమిక సమస్యలను వెంటనే పరిష్కరించి, కాలనీ అభివృద్ధికి సహకరించాలని ఆర్ఎస్‌పీ పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర విజ్ఞప్తి చేశారు. సోమవారం ధర్మవరంలోని రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లకు ఆర్ఎస్‌పీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌పీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ నిరుపేదలకు నివాస సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన తుంపర్తి కాలనీలో ప్రస్తుతం సుమారు 1,500కు పైగా కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ రేషన్ షాప్, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య సేవలు , ఇతర మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు నిత్యం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీలోని ప్రజల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని మంత్రి, జిల్లా కలెక్టర్ లను కోరినట్లు చెప్పారు. వినతిపత్రంపై మంత్రి, కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తుంపర్తి కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రం అందజేసేందుకు వచ్చిన వారిలో మంజుల నరేంద్ర తోపాటు ఆర్ఎస్‌పీ నాయకులు దాసరి శ్రీనివాసులు, చిన్న రాయుడు , నాయకులు, కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

# రాయలసీమనెల్లూరు జిల్లాలతో తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు

### పశ్చిమ ప్రాంతాల్లో సోలార్ ప్రాజెక్టులకు ప్రభుత్వ భూములు గుర్తించాలని అధికారులకు ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా సూచన

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**

రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాయలసీమ, నెల్లూరు జిల్లాలతో తిరుపతి ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, తిరుపతి ఎకనామిక్ రీజియన్ సీఈవో ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. కర్నూలు కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఏర్పాటుకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర అభివృద్ధి దృష్టికోణం, భవిష్యత్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమతుల అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్‌లో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలు భాగంగా ఉన్నాయని తెలిపారు.






ప్రతి ప్రాంతం ప్రత్యేక బలాలు, సహజ వనరులు, పరిశ్రమలకు అనుకూలతలు, మౌలిక వసతులు ఆధారంగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నట్లు చెప్పారు. అభివృద్ధి చోదకాలను గుర్తించి వాటిని అనుసంధానించే సమర్థవంతమైన లాజిస్టిక్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే పట్టణాభివృద్ధి, రవాణా సౌకర్యాలు, మానవ వనరుల సామర్థ్యాన్ని సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి అనుబంధంగా భవిష్యత్ పట్టణ అవసరాల కోసం ముందుగానే భూములు గుర్తించి రిజర్వ్ చేయాలని ఆదేశించారు. పరిశ్రమలతో పాటు నివాస, వాణిజ్య, మౌలిక సదుపాయాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సమగ్ర అర్బన్ డెవలప్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఆదోని ప్రాంతంలో పరిశ్రమలు, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనువైన భూములను గుర్తించాలని ఆదేశించారు. పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఓర్వకల్లు నోడ్‌లో పరిశ్రమల స్థాపన, డ్రోన్ సిటీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఎంఎస్ఎంఈలు, నీటి పారుదల ప్రాజెక్టులు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని అభివృద్ధి ప్రాజెక్టులు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల పురోగతిని వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం అశోక్ కుమార్, ఏపీఐఐసీ అధికారి సందీప్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, సీపీఓ భారతి, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్, డీడీ మైన్స్ నాగిని తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానో ఉపాధ్యాయులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం

### మండల విద్యాశాఖ అధికారి జి ఓంకార్ యాదవ్

**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 8(రిపబ్లిక్ న్యూస్)**



ఓర్వకల్లు మండల విద్యాశాఖ అధికారి జి ఓంకార్ యాదవ్ అధ్యక్షతన మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్స్ నందు 10 కాంపోనెంట్స్ కి సంబంధించి ఎస్టిమేషన్స్ వేసుకోవాల్సిందిగా తెలియజేయడశీ అయినది. ఈ సమావేశంలో పీఙూ నాగ అనసూయ, ాాజు రవికుమార్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, పీూా ప్రధానోపాధ్యాయులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణానికి భూమిపూజ.

### జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం/ గుత్తి, జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లాలోని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూ. 95 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన పెట్రోల్ బంక్కు జిల్లా ఎస్పీ జగదీష్ సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పెట్రోల్ బంక్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బిపిసిఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పెట్రోల్ బంక్ పోలీస్ శాఖ వాహనాలకు మాత్రమే కాకుండా సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుందని, నాణ్యమైన ఇంధనాన్ని అందించడమే ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పోలీస్ వాహనాలు ఇంధనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమయం ఆదా అవుతుందని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఇంధనం అత్యవసర అవసరమని, ఈ బంక్ అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే అవకాశం ఉంటుందని అన్నారు. నిర్మాణ పనులను సకాలంలో, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# కర్నూలు బస్‌స్టాండ్‌లో బంగారు దోపిడీ గ్యాంగ్ అరెస్ట్

## హర్యానాకు చెందిన నలుగురు దొంగలు పట్టివేత

### సీసీటీవీ ఆధారాలతో కేసు ఛేదించిన పోలీసులు మహిళల బంగారం, వెండి ఆభరణాలు రికవరీ

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 8)**

కర్నూల్ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో మహిళల బ్యాగులను టార్గెట్ చేసి చోరీకి పాల్పడిన హర్యానా రాష్ట్రానికి చెందిన నలుగురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి పట్టుకున్నారు.

ఈ ఘటన ఈ ఏడాది మే 14న చోటుచేసుకుంది. కర్నూల్‌కు చెందిన తల్లికూతుళ్లు సావిత్రమ్మ, శ్రీలత హైదరాబాద్ వెళ్లేందుకు బస్ స్టాండ్‌లో వేచి ఉండగా, నలుగురు వ్యక్తులు వారికి సహాయం చేస్తున్నట్లు నటించారు. వారి లగేజ్‌ను బస్సులో పెడుతున్నట్లుగా నమ్మించి, సూట్‌కేస్ జిప్ తెరిచి అందులో ఉన్న సుమారు 6.5 తులాల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి ఆభరణాలను దోచుకుని పరారయ్యారు.



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి అనుమానితులను గుర్తించారు. విచారణలో వారు హర్యానా రాష్ట్రానికి చెందిన వారిగా తేలింది.

అరెస్ట్ అయిన నిందితులు: సందీప్, సునీల్ కుమార్, రాజేష్, ప్రవీణ్ (భీవాని జిల్లా, హర్యానా రాష్ట్రం). వీరిలో ప్రధాన నిందితుడు సందీప్‌పై పలు రాష్ట్రాల్లో 30కి పైగా కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

కర్నూల్ ఫోర్త్ టౌన్ సిఐ విక్రమ్ సింహ మరియు ఎస్ఐ గోపీనాథ్ వారి టీం ఎంతో చాకచక్యంగా యుకాన్ ప్లాజా వద్ద ఈరోజు ఉదయం నిందితులను అరెస్ట్ చేసిన ఫోర్త్ టౌన్ సిఐ విక్రమ్ సింహ మరియు గోపీనాథ్, చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలను రికవరీ చేశారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు.

# స్టేట్ రెండవ ర్యాంకు విద్యార్థికి జిల్లా విద్యాశాఖ అధికారి అభినందన



**నంద్యాల జూన్ 8 (రిపబ్లిక్ న్యూస్) :** పట్టడానికి చెందిన గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివి రాష్ట్రస్థాయిలో పదవ తరగతి లో 588 మార్కులతో రెండవ ర్యాంకు సాధించిన వంగూరి జయప్రకాష్ అనే విద్యార్థిని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ న నంద్యాల కు చెందిన విద్యార్థి పదో తరగతి పరీక్షలలో 588 మార్కుల సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకర్ గా నిలబడడం నంద్యాల జిల్లాకే గర్వకారణం అన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థి ఇంటర్మీడియట్ లో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణ సాధించి, తను అనుకున్న లక్ష్యాన్ని పొందెంతవరకు కృషి చేయాలని తెలిపారు. ఉన్నత ఆశయాలను కలిగి ఉండి, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేసినప్పుడు విజయం మనకు దాసోహం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ హైదరాబాద్ వంగూరి యాకయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాదాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ఏ. పి.ఎస్.ఏ.పి.డి మరియు పిఈటి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీ బత్తుల రవికుమార్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఐజయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు రాజశేఖర్, ఓబయ్య తదితరులు విద్యార్థిని అభినందించారు.

# రూ.3.50 కోట్ల విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

### పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశాం -మంత్రి సత్యకుమార్ యాదవ్







**శ్రీ సత్య సాయి సంక్షేమం, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**

ధర్మవరం పట్టణ శివారు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించారు. పట్టణంలోని 28వ వార్డు ఎల్-1 కాలనీలో రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ఘనంగా ప్రారంభించారు.

**విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.110 కోట్ల**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ, ఎల్-1 నుంచి ఎల్-4 కాలనీలు, వైఎస్సార్ కాలనీ ప్రాంతాల్లో గత పదిహేనేళ్లుగా కొనసాగుతున్న లో-వోల్టేజ్, విద్యుత్ అంతరాయాల సమస్యలకు ఈ ఉపకేంద్రం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గతంలో ప్రారంభమైన పనులు మధ్యలో నిలిచిపోగా, ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ ఉపకేంద్రం ద్వారా 7,500 మంది వినియోగదారులు లబ్ధి పొందనున్నారని తెలిపారు. ఇందులో 600 మంది వ్యవసాయ వినియోగదారులు, 6,900 మంది గృహ, వాణిజ్య వినియోగదారులు ఉన్నారని పేర్కొన్నారు. టిడ్కో గృహాలు, ఇందిరమ్మ కాలనీ, రేగాటిపల్లి, గొల్లవాండ్లపల్లి తదితర ప్రాంతాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. ఉపకేంద్రంలో భాగంగా 2.5 కిలోమీటర్ల మేర 33 కె.వి ఫీడర్‌తో పాటు నాలుగు 11 కె.వి ఫీడర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దీని వల్ల చెన్నకేశవాపురం సబ్‌స్టేషన్‌పై ఉన్న విద్యుత్ భారం కూడా తగ్గుతుందన్నారు. పట్టణంలో విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.110 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించామని, ఇప్పటికే తొలి దశలో రూ.4 కోట్లు మంజూరయ్యాయని మంత్రి వెల్లడించారు. పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ వంటి పథకాల ద్వారా ప్రజలు, రైతులు విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**ఉపకేంద్రం రైతులు, గృహ వినియోగదారులకు ఎంతో మేలు**

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉపకేంద్రం రైతులు, గృహ వినియోగదారులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మోసెస్, శివరాములు, శ్రీధర్, నాగభూషణ, నాయకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వివాదంపై స్పష్టత

## ప్రకాశ్ కుమార్ వ్యాఖ్యలు అసత్యమని అంగీకారం

**ఆందోల్ ప్రతినిధి జూన్ 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌కు సంబంధించిన అంశంపై ప్రకాశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు అసత్యమని ఇప్పుడు సంబంధిత వ్యక్తి స్వయంగా అంగీకరించినట్లు సమాచారం.గ్రామ పరిధిలో నిన్న ఈ విషయంపై చర్చలు, వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. అయితే ఇప్పుడు తన మాటలు తప్పుగా వెళ్లినట్లు, అవి నిజానికి ఆధారంలేనివని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో సర్పంచ్‌పై వచ్చిన అపవాదాలకు స్పష్టత వచ్చినట్లు స్థానికంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని పెద్దలు సూచిస్తున్నారు. ప్రజా ప్రతినిధులపై ఆరోపణలు చేయేటప్పుడు పూర్తి ఆధారాలు ఉండాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటి తాజా పరిణామాలతో ఈ వివాదానికి తాత్కాలికంగా తెరపడినట్లు గ్రామ వర్గాలు పేర్కొంటున్నాయి.


ప్రకాష్ కుమార్


సర్పంచ్ విజయ లక్ష్మి

## వేరుశనగ విత్తనాల కొరకు నమోదు చేయించుకోవాలి

**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 08 రిపబ్లిక్ న్యూస్**

వేరుశనగ విత్తనాల కొరకు రైతులు సచివాలయాలలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు స్థానికంగా ఆయన మాట్లాడుతూచౌడేపల్లి మండలంకు 1100 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కేటాయించారన్నారు అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈనెల తొమ్మిది నుంచి రిజిస్ట్రేషన్లు చేస్తారన్నారు వేరుశనగ విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కు లింక్ అయిన మొబైల్ ఫోన్ తీసుకొని తమ రైతు భరోసా కేంద్రంకు వెళ్లి పొందవచ్చునన్నారు రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బు చెల్లించిన రైతులకు మాత్రమే విత్తనాలు వచ్చిన తరువాత ఇస్తారన్నారు రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు విత్తనాలు ఇవ్వబడవన్నారు . 30 కేజీల బస్తా పూర్తి ధర రూ. 3060లు సబ్సిడీ రూ. 1224లు పోను రైతు రూ. 1836లు చెల్లించాలన్నారు



## 95 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

### చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు

### అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లా లో ధాన్యం కొనుగోళ్లు 95 శాతం పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.
సోమవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.



జిల్లా వ్యాప్తంగా 82,251 మంది రైతుల నుంచి 3,80,358 .240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,65,394 మంది రైతులకు 694,32 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు.
జిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు.
ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు, హమాలీనీ ధాన్యం కొనుగోళ్లు నడుస్తున్న కేంద్రాల్లో ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు.
అధికారులు అప్రమత్తంగా ఉండి త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,సివిల్ సప్లై శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు,ఆర్డీవోలు, తహశీల్దార్లు,ధాన్యం సేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### --జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 8 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి దరఖాస్తుల్లో పెన్షన్లు 15, భూభారతి 24, ఇందిరమ్మ ఇండ్లు 15, ఇతర 40, మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 8( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.
సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు.అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ గఫార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పెద్దకొండామర్రి నందు కేత్ బచావో అభియాన్

**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 08 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని పంచాయితీ కేంద్రం పెద్ద కొండామరి లో కృషి విజ్ఞాన కేంద్రము, కలికిరి వారి ఆధ్వర్యం లో కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ,మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి సూచన మేరకు పొలాల సంరక్షణ పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవికె, కలికిరి సమన్వయకర్త, డాక్టర్ కె. మంజుల మాట్లాడుతూ నేల సంరక్షణకు గాను రైతులు పాటించాల్సిన వివిధ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు జూన్ ఒకటవ తేదీ నుండి 30 జూన్ వరకు వివిధ గ్రామాల్లో చేపట్టుతున్నట్లు తెలిపారు.పచ్చి రొట్ట ఎరువులు,జీవన ఎరువులు మరియు జీవ శిలీంద్ర నాసినులు తప్పని సరిగా వాడాలని రైతులకు సూచించారు. రైతులు పంటలు వేసేముందు పచ్చి రొట్ట ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పచ్చి రొట్ట పంటలను పెంచి దుక్కిలో కలియ దున్నాలని తెలిపారు. అలాగే ప్రకృతి లో లభించే వేప, కానుగ, జిల్లేడు లాంటి



కొమ్మలను కొట్టి పంటకు వాడుకుంటే ఎరువు గానే కాకుండా చీడ పీడల నియంత్రణ కు ఉపయోగ పడతాయని విశదీకరించారు.దీనివల్ల ఎకరాకు 25% నుంచి 30% రసాయన ఎరువులను తగ్గించవచ్చని తెలిపారు. నేలలో సేంద్రీయ కర్బనం పెరిగి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని సూచించారు. అలాగే అంతర పంటలు,ప్రత్యామ్నాయ పంటలు అయిన అపరాలు, చిరు ధాన్యాలు పండించు కోవాలని తద్వారా నేల ఆరోగ్యం వృద్ధి చెందడమే కాకుండా రైతుకు నికర ఆదాయం పెరుగుతుందని తెలియ చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అధికారి శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎరువుల పంపిణీ ఏపీ ఏ ఐ ఎం ఎస్ 2.0యాప్ ద్వారా నేటి నుండి జరుగుతుందని తెలిపారు.భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం, వానపాముల ఎరువు మరియు పశువుల ఎరువు వివిధ పంటల్లో ఏవిధంగా వాడాలని తెలియజేశారు.
అలాగే యూరియా, డి ఏ పి అందుబాటులో ఉన్నాయని, ఏ రైతుకు, ఏ పంటకు ఎంత అవసరమో అంతే కొనుగోలు చేయాలి అని అభ్యర్థించారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ జిల్లా వనరుల కేంద్రం అధికారి పి. రామకృష్ణ రాజు కేవీకే శాస్త్రవేత్త సోమ శేఖర్ బాబు ఆత్మ అధికారి శ్రీ. అమృత్ కుమార్ రెడ్డి వి ఏ ఏ జయంతి అభ్యుదయ రైతు పూల చంద్ర మౌళి రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 8 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల పిల్లి కొట్యాల్ ఏరియాలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జి జి హెచ్ ఎస్ సూపరిండెంట్ డాక్టర్ సునీత, ఆధ్వర్యంలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ షర్మిల, జి జి హెచ్ ఎస్ ఆర్ ఎం ఓ రేవతి డి సి హెచ్ ఎస్ శివదయాల్, ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా హెచ్ ఓ డి జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్ర కుమార్, డాక్టర్ రాజేశ్వరి , మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ పావని, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. బోస్ రాజశేఖర్ , బోని, కౌన్సిలర్ విశ్వం లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి జిల్లా



కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల కోసం చర్చించడం జరిగింది అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, , ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.
అనంతరం నూతనంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి, వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణ ప్రణాళికలపై సమావేశం

**ఆందోల్ ప్రతినిధి జూన్ 8 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అందోల్‌జోగిపేట ప్రాంతంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 కార్యాచరణ ప్రణాళికలపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో ప్రధాన అతిథి మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ 99 కార్యాచరణ ప్రణాళికలు దోహదపడతాయని తెలిపారు. అభివృద్ధి పనులను




గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు సమన్వయంతో అమలు చేయాలని సూచించారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి సాధ్యమని



అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేసి నిర్ణీత కాలపరిమితిలో కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వెల్లడించారు.

# మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి డిమాండ్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో తొలగించిన శానిటేషన్ కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.
ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అనంతపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**50 ఏళ్లకే ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయం**

ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెం.138 ప్రకారం శానిటేషన్, సెక్యూరిటీ




కార్మికులకు నెలకు రూ.18,600 వేతనం చెల్లించాల్సి ఉండగా, కాంట్రాక్టర్లు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను 60 ఏళ్ల వరకు కొనసాగిస్తుండగా, వైద్య రంగంలో మాత్రం 50 ఏళ్లకే ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమన్నారు.
కార్మికుల సమస్యలను అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కార్మికులను అడ్డగోలుగా తొలగించడం, ప్రశ్నించిన వారిని బెదిరించడం కార్మిక వ్యతిరేక చర్యలేనని



విమర్శించారు. గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదన్నారు.ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ నెల 16న "చలో విజయవాడ" కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, జిల్లా కార్యదర్శి రాజు, కృష్ణానాయక్, యూనియన్ జిల్లా నాయకులు మనోహర్, వెంకటేష్, వన్నూరు, లక్ష్మీదేవి, శివ, రేష్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీపై వెళ్లి అభివృద్ధి పనుల పరిశీలన

### ప్రతి ఓటు కీలకమే .. ఎస్ ఐ ఆర్ పై సునీత దిశా నిర్దేశం

**శ్రీ సత్యసాయి / కనగానపల్లి, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
ఇంధన పొదుపు అవసరాన్ని ప్రజలకు చాటిచెప్పేలా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సోమవారం స్కూటీపై ప్రయాణించారు. టీడీపీ నాయకులతో కలిసి కనగానపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.
ముందుగా మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించిన ఆమె, రూ.1.25 కోట్ల ఎస్-ఎస్ఏ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలు ఈ నెల 12న ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం స్కూటీపై స్థానిక చెరువు వద్దకు చేరుకుని మరమ్మత్తు పనులను పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పనులను



త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి**

ప్రతి ఓటు కీలకమని క్యాడర్‌కు ఎమ్మెల్యే సునీత సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పార్టీ శ్రేణులు అత్యంత బాధ్యతతో తీసుకోవాలని ఆమె చెప్పారు. మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో కన్వీనర్లు, కో-కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, బీఎల్ఏలు, పార్టీ నాయకులతో



సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటరు ధృవీకరణ, కుటుంబ లింకేజీలు, డ్రాఫ్ట్ జాబితాల పరిశీలన, అభ్యంతరాల నమోదు తదితర అంశాలపై వివరించారు. జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందని, నిర్లక్ష్యం చేస్తే ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి నాయకుడు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోలింగ్ బూత్‌ల వారీగా ఓటరు జాబితాలను నాయకులకు అందజేశారు.

# ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

**: జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్**

**ప్రతి శాఖ పనితీరులో క్రమంగా మెరుగుదల కనిపించాలి**

**ప్రభుత్వ కృషికి అనుగుణంగా అధికారులు ఫలితాలు చూపాలి**

**ప్రజాసేవలో జవాబుదారీతనం, పనితీరులో పురోగతి తప్పనిసరి**

**రాష్ట్రంలోనే జిల్లాను నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకు సమష్టి కృషి అవసరం**

**సంక్షేమ పథకాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు రావాలి**

**క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అసలైన విజయ ప్రమాణం**




**నంద్యాల బ్యూరో, జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడం ప్రతి అధికారి బాధ్యత అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన వ్యవసాయం, ఉద్యానవనం, తాగునీరు, జలవనరులు, పబ్లిక్ హెల్త్, అటవీ శాఖ, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిగింది. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, గిత్త జయసూర్య, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధి, ప్రజాసేవ, పరిపాలనలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశాలు కేవలం పనుల పురోగతిని అంచనా వేసేందుకు మాత్రమే కాకుండా అధికారుల్లో మరింత ఉత్సాహం, బాధ్యత మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం చూపుతున్న అంకితభావం, కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధిస్తోందని, దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతోందని తెలిపారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, పెద్ద పారిశ్రామిక సంస్థలు తక్కువ సమయంలోనే రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా గుర్తించడం ప్రభుత్వ సమర్థ పాలనకు నిదర్శనమన్నారు. పుట్టపర్తిలో ప్రారంభించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసి రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రజా సేవల అందజేత, వివిధ శాఖల పనితీరుపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. విద్యుత్ రంగంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విద్యుత్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి నేడు వ్యవసాయానికి, గ్రామీణ ప్రాంతాలకు నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందించే స్థాయికి చేరుకున్నామని అన్నారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడంలో అధికారులు మరింత చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజాసేవను బాధ్యతగా, కర్తవ్యంగా భావించాలని, రైతులు, కూలీలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు వంటి సాధారణ ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి అధికారి తన పనితీరును నిరంతరం మెరుగుపరుచుకుంటూ ప్రతి నెలా కొంతైనా పురోగతి సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఏర్పడుతున్న సానుకూల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి ప్రతి నెలా సమీక్షిస్తున్నారని, అధికారుల పనితీరు నిరంతరం మెరుగుపడాలి తప్ప తగ్గకూడదని స్పష్టం చేశారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందించిందని, గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయడంతో కొత్త పనుల అమలుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తున్న నేపథ్యంలో అధికారులు కూడా వేగవంతంగా స్పందించి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. పనితీరులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తగిన చర్యలు తప్పవని, భవిష్యత్ పోస్టింగ్‌లు, బదిలీలు కూడా పనితీరు ఆధారంగానే నిర్ణయించబడతాయని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ రేషన్ డీలర్లు సమయానికి అందుబాటులో లేకపోవడం, వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించకపోవడం, సరుకుల పంపిణీలో తేడాలు ఉండటం వంటి అంశాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం తరహాలో రేషన్ పంపిణీ వ్యవస్థలో కూడా అధిక ప్రజా సంతృప్తి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదాముల నుంచి తక్కువ బరువుతో సరుకులు అందుతున్నాయనే డీలర్ల ఫిర్యాదులపై స్పందిస్తూ, వేయింగ్ స్కేల్స్ ద్వారా బరువు ధృవీకరించి, ప్రింటెడ్ రశీదులతోనే సరుకులను లోడ్ చేయాలని ఆదేశించారు. పౌర సరఫరాల వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది పనితీరును మెరుగుపరిచే బాధ్యతను జాయింట్ కలెక్టర్ తీసుకోవాలని సూచించారు. అన్నా క్యాంటీన్ల పనితీరు రాష్ట్ర స్థాయిలో మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలపై సమీక్షిస్తూ ప్రజల సంతృప్తి శాతం క్రమంగా తగ్గుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, బస్ డిపోలలో మరుగుదొడ్లు, తాగునీరు, సీటింగ్ సౌకర్యాల కొరతతో పాటు సర్వీసులు సమయానికి అందకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. జిల్లాలోని బస్ డిపోలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉద్యోగులు కేవలం విధులు నిర్వహించడం కాకుండా సంస్థకు విలువను జోడించేలా పనిచేయాలని సూచించారు. రెవెన్యూ శాఖలో ఎఫ్-లైన్ సర్వే పనితీరు గత ఏడాదితో పోలిస్తే మెరుగుపడిందని పేర్కొంటూ, రవాణా శాఖలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా విశ్లేషించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో సైంటిఫిక్ డ్రైవింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు వివరించగా, వాటికి ఆమోదం లభిస్తే డ్రైవింగ్ టెస్టుల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై మాట్లాడుతూ తాగునీరు, గృహనిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను సానుకూల, ప్రతికూల ఫీడ్‌బ్యాక్‌లుగా వర్గీకరించి పనితీరును అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని, అదే విధంగా అధికారులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం, చిన్న అభివృద్ధి పనుల అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామాల్లో ఎన్ని వీధి దీపాలు పనిచేస్తున్నాయి, ఎన్ని పనిచేయడం లేదనే అంశాలపై సమగ్ర చెక్‌లిస్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద చేపట్టిన ప్రతి ఫీడర్ పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు లేదా చెట్లు కూలి సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి కొత్త పథకాలు మంజూరు కావాలంటే ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులను శాతం వంద పూర్తి చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో జిల్లాలో దాదాపు 9,340 పెండింగ్ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొంటూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటి మంజూరుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీశైలం, నంద్యాల జిల్లాల్లో విద్యుత్ లైన్ల అప్‌గ్రేడేషన్, సబ్‌స్టేషన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు అటవీ శాఖ అవసరమైన అనుమతులను ప్రాధాన్యతతో మంజూరు చేసి సానుకూల సహకారం అందించాలని కోరారు. అలాగే పాత విద్యుత్ లైన్ల ఆధునీకరణకు అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన జారీ అయ్యేలా చూడాలని సూచించారు. శ్రీశైలం – దోర్నాల రహదారిపై ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, రోడ్డు పక్కన ఉన్న బర్మ్‌ను సురక్షితంగా నిర్వహించాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. ఈ విషయంలో వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే సమయంలో సంజామల మండలంలోని ఎగ్గొని గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ సంబంధిత పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ అంశంపై ఎంఆర్‌ఓతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న పనులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో గోస్పాడు ప్రాంతంలో 9 సెం.మీ., నంద్యాలలో 4 సెం.మీ. వర్షపాతం నమోదైందని, డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల, బనగానపల్లి ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 14,05,443 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 6,87,663 మంది పురుషులు, 7,17,497 మంది మహిళలు, 283 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ఓటర్ల సమస్యల పరిష్కారం కోసం 1950 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 7 ఆర్టీసీ డిపోల ద్వారా రోజూ సుమారు 22 వేల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. అలాగే జిల్లాలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా, ఇప్పటివరకు 11,500 టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

గడివేముల, పాణ్యం మండలాలకు సకాలంలో సాగునీరు అందడంతో మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. గడివేముల ప్రాంతంలో మరింత ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లో-వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

### ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ బస్టాండ్‌కు రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆర్టీసీ డిపోలకు ఆదాయ వనరులు పెంచి అభివృద్ధికి వినియోగించే అవకాశాలు కల్పించాలని కోరారు. ఎరువుల వినియోగ నియంత్రణ, రైతులకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

### నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

జల జీవన్ మిషన్ పనులను నియోజకవర్గాల వారీగా కేటాయించాలని కోరారు. ఆర్డీఎస్ కింద మిగిలిన గ్రామాలను ఫేజ్-2లో చేర్చాలని సూచించారు. కొలనుభారతి దేవస్థానానికి త్రీఫేజ్ విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు.

### శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

ఆత్మకూరుదోర్నాల రహదారిని విస్తరించి రాకపోకలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలని కోరారు.

---

# శ్రీశైలంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

**భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించింది**

**యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం**

**ప్రతిరోజూ యోగా జీవితంలో భాగం చేసుకోవాలి -జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**








**నంద్యాల బ్యూరో, జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్):** భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీశైలంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పకుండా ఆచరించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే యోగాంధ్ర కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశైలంలో నిర్వహించిన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో సుమారు 2,100 మంది పాల్గొని యోగాభ్యాసం చేశారు. కార్యక్రమం కోసం ఆలయ ముఖద్వారం సమీపంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయగా, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు విస్తృత ఏర్పాట్లు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సన్నిధిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల సూచనల మేరకు దేవస్థానం పరిధిలో యోగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం కోసం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యోగా గురువులను ఆహ్వానించామని, గత రెండు రోజులుగా సిబ్బంది, స్థానికులు, యాత్రికులకు ప్రత్యేక యోగా శిక్షణ అందించామని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక సామర్థ్యాలు పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత మరియు మానసిక ప్రశాంతత పెరుగుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ప్రముఖ యోగా గురువు శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం సాధకులతో సూక్ష్మ వ్యాయామాలు చేయించి, ప్రణవ ధ్యానం, ప్రాణాయామం నిర్వహించారు. ప్రాణాయామం ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ యోగాసనాలను అభ్యసింపజేశారు. యోగాభ్యాస సమయంలో ప్రతి ఆసనానికి సంబంధించిన ప్రయోజనాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ వివరించారు. త్రికోణాసనం, ఉత్థాన పాదాసనం, అర్ధ హలాసనం, శలభాసనం వంటి ఆసనాలతో పాటు కపాలభాతి, అనులోమ-విలోమ, శీతలి, భ్రామరి తదితర ప్రాణాయామ విధానాలను నిర్వహించారు. శారీరక ఆసనాలు, శ్వాస నియంత్రణ, ధ్యానం, ప్రాణాయామం యోగాలోని ప్రధాన అంశాలని తెలిపారు. చివరగా శాంతి మంత్రాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డీఓ వెంకటశివ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు, జిల్లా నోడల్ అధికారి డా. వాణి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు శ్రీమతి జి. గంగమ్మ, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన డా. దీవి హయగ్రీవాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించి యోగా విశిష్టత, యోగ సాధన ద్వారా కలిగే ఆధ్యాత్మిక అనుభూతులను విశదీకరించారు. అనంతరం యోగా గురువులు, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు విశిష్ట అతిథులను శ్రీస్వామి-అమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# యోగాంధ్ర-2026 ప్రారంభం..

## గుత్తి కోటలో యోగా కార్యక్రమాలకు ఏర్పాట్లు

**అనంతపురం/ గుత్తి, జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026లో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ప్రారంభ కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు గుత్తి మునిసిపల్ కమిషనర్ బి. జబ్బార్ మియా తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుత్తి కోట పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన నేపథ్యంలో జూన్ 7 నుంచి జూన్ 20, వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గుత్తి మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ జబ్బార్ మియా ఆధ్వర్యంలో యోగా గురువు కృష్ణ యోగా ట్రైనర్లకు శిక్షణ అందించారు. అనంతరం ప్రతి సచివాలయ పరిధిలో ప్రజల నమోదు ప్రక్రియ పూర్తి చేసి యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

అలాగే జూన్ 9, న ఉదయం గుత్తి కోట వద్ద ఉన్న ఆర్కియాలజీ కార్యాలయ ప్రాంగణంలో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, మునిసిపల్ మరియు సచివాలయ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు, మెప్మా సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, గుత్తికోట పరిరక్షణ సమితి అధ్యక్షుడు విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# బండగేరి రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**గుత్తి జూన్ 08 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి పట్టణానికి చెందిన బండగేరి రవి జన్మదిన వేడుకలను సోమవారం ఆయన మిత్రులు, సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు సూరి యాదవ్, గుంతకల్లు నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు పోతుల అరవింద్ యాదవ్, గుత్తి పట్టణ 11వ వార్డు నాయకుడు బోయ బాలకృష్ణ, ఆర్ఎస్ స్టోర్ డీలర్ భరత్, తెలుగుదేశం పార్టీ కార్యకర్త కిరణ్తో పాటు మిత్రబృందం పాల్గొన్నారు.హాజరైన వారు బండగేరి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది.

# రైతుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు ఎన్జీ రంగా



**మహానంది, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్)**

ఆచార్య ఎన్జీ రంగా రైతుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని, రైతుల సేవ కోసం తన జీవితాన్ని అర్పించి పిల్లలను కనకుండా నివారించుకున్న గొప్ప వ్యక్తి అని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ .జయలక్ష్మీ తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వర్ధంతి సందర్భంగా సోమవారం మహానంది కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. డాక్టర్ వి. జయలక్ష్మీ మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో అత్యధిక కాలం ప్రజా ప్రతినిధిగా సేవలందించిన చరిత్ర ఆయనకే సొంతమన్నారు. వ్యవసాయ రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరు పెట్టినట్లు వివరించారు. కార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధైనందిక జీవితంలో యోగా భాగం కావాలి





**మహానంది, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్)**ప్రతి ఒక్కరి దైనందిక జీవితంలో యోగా భాగం అవ్వాలని, నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరడంతో పాటు మానసిక ఒత్తిడి దూరం అవుతుందని మహానంది దేవస్థానం ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి అన్నారు. మహానందిలోని పోచా బ్రహ్మానందరెడ్డి డార్మెటరీ భవనంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా గురువు సంపత్ జీ ఆధ్వర్యంలో యోగా ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, అందుకే నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగాకు విశేష ఆదరణ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యోగాంధ్ర పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. అందులో భాగంగానే దేవాలయ శాఖ ఆధ్వర్యంలో మహానంది దేవస్థానంలో ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర అవధాని. ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బనగానపల్లెలో 74 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం

**బనగానపల్లె జూన్ 08 రిపబ్లిక్ న్యూస్**

నంద్యాల జిల్లా బనగానపల్లె సబ్‌జైలులో ఖైదీల ఉపాధి కోసం నిర్వహిస్తున్న హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్ ఆదాయంలో భారీ అక్రమాలు వెలుగుచూశాయి. 2022 నుంచి 2025 వరకు అక్కడ పనిచేసిన హెడ్ వార్డర్ రామచంద్రారెడ్డి, బంక్‌కు వచ్చిన సుమారు రూ.74 లక్షల ప్రభుత్వ నిధులను తన వ్యక్తిగత ఫోన్‌పే ఖాతాకు మళ్లించినట్లు ప్రభుత్వ ఆడిట్‌లో బయటపడింది.

సబ్ జైలు సూపరింటెండెంట్ యోగేష్ కుమార్ ఫిర్యాదు మేరకు బనగానపల్లె పోలీసులు కేసు నమోదు చేశారు. రామచంద్రారెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది.

# సిఐ ధనంజయ యాదవ్ ను మర్యాదపూర్వం కలిసిన యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు



**కల్లూరు ప్రతినిధి, జూన్ 8(పబ్లిక్ న్యూస్)**

సోమవారం రోజున కల్లూరు మండలం ఉల్లందకొండ పోలీస్ స్టేషన్ లో సిఐ ధనంజయ యాదవ్ ను సిఐగా ప్రమోషన్ వచ్చినందుకు సిఐ ధనంజయ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాలు పూలదండలు వేసి ఆయనను సన్మానించిన,యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్. యాదవ సంఘం నాయకుడు తిక్కన్న యాదవ్. యాదవ సంఘం నాయకుడు శేఖర్ యాదవ్. బిజెపి నాయకులు శ్రీరాములు యాదవ్. రమేష్ యాదవ్. భాస్కర్ యాదవ్. మద్దిలేటి యాదవ్

# కౌలు రైతులకు వెంటనే కౌలు కార్డులు ఇవ్వండి



**మహానంది, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్)**

కౌలు రైతులకు వెంటనే కౌలు కార్డులు జారీ చేయాలని తహశీల్దార్ రమాదేవి ఆదేశించారు. వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భూ యజమాని ఆధార్, పాస్ పుస్తకం, కౌలు రైతు ఫోటో, ఆధార్ అవసరమని చెప్పారు. పంటపై మాత్రమే కౌలు రైతుకు హక్కు ఉంటుందని, భూమిపై ఉండదని స్పష్టం చేశారు. కార్డులు ఉంటేనే ప్రభుత్వ ప్రయోజనాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు.

# ఒకటిన్నర తులం బంగారు గొలుసు అప్పగింత



**మహానంది, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్)**

మహారాష్ట్రకు చెందిన భక్తుడు కోనేరులో స్నానం ఆచరిస్తూ పోగొట్టుకున్న బంగారు గొలుసును మహానంది దేవస్థానం అధికారులు భద్రంగా భక్తుడికి అందజేశారు. సోమవారం మహానంది ఆలయంలోని కోనేరులో మహారాష్ట్ర లోని భాగల్ కోట్ ప్రాంతానికి చెందిన సంతోష్ కోనేరులో స్నానం చేస్తున్న సమయంలో ఒకటిన్నర తులం బంగారుతో ఉన్న రుద్రాక్ష చైన్ జారవిడుచుకున్నారు. బయటికి వచ్చిన అనంతరం విషయం గమనించి దేవస్థానం సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, హోం గార్డు శరత్ నాయక్ లకు సమాచారం అందించగా స్థానిక ఏజెన్సీ ఉద్యోగుల చేత వెతికించి దొరకడంతో అప్పగించారు.

# శ్మశానానికి స్థలం కేటాయించండి



**మహానంది, జూన్ 8, (రిపబ్లిక్ న్యూస్)**

బుక్కాపురంలో ఉన్న ఎస్సీలకు శ్మశానం లేక అవస్థలు పడుతున్నట్లు వాపోతున్నారు. సోమవారం గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రెండు వర్గాల వారు తహశీల్దార్ రమాదేవిని కలిసి వినతి పత్రం అందించారు. రోడ్డు పక్కన ఉన్న సర్వే నంబర్ 26/1లో స్మశానం ఏర్పాటు చేసుకునేందుకు అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల వారికి ఉన్నాయని, తమ వర్గం వారికి మాత్రమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ భవనానికి మరమ్మతులు చేపట్టాలి

## శిథిలమైన గోడలను పునర్నిర్మించాలి

## ఎంఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ విజ్ఞప్తి

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం నగరంలోని అంబేద్కర్ భవనం చుట్టూ ఉన్న శిథిలావస్థలోని గోడలను తక్షణమే మరమ్మతులు చేసి, అవసరమైతే పునర్నిర్మించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ జిల్లా కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదర్శన్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

**అంబేద్కర్ భవనాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత**



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భవనం సామాజిక, విద్యా, ప్రజా కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగపడుతున్నదని తెలిపారు. ప్రస్తుతం భవనం చుట్టూ ఉన్న గోడలు పలు చోట్ల దెబ్బతిని శిథిలావస్థకు చేరుకోవడంతో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే ఈ భవనాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అధికారులు



వెంటనే స్థలాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు కొత్త గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో దళిత సంఘం నాయకుడు మద్దెలచెరువు మల్లయ్య, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే సాయికుమార్, ఎంఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, మురళి, ఎన్ఎస్‌యూఐ , వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గురుకులాలు, కేజీబీవీల్లో సీట్లు పెంచాలి

## ప్రభుత్వాన్ని కోరిన మాల మహానాడు నాయకులు

## పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతి




**అనంతపురం కలెక్టరేట్, జూన్ 08,(రిపబ్లిక్ న్యూస్):**

గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో మాల ఉపకులాల విద్యార్థిని, విద్యార్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని,అదనంగా సీట్లు పెంచాలని మాల మహానాడు యువజన, విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) జిల్లా కలెక్టర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు.


**విద్యాసంస్థల్లో సీట్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యకు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలంటే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల భారం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి రామ్మూర్తి, జిల్లా అధ్యక్షుడు మాల సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా అజయ్ కుమార్, జిల్లా యువజన విద్యార్థి విభాగం అధ్యక్షుడు బండారు మనోజ్ కుమార్ తదితరు పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధి సభను విజయవంతం చేయండి

## కూడా ఛైర్మన్ పిలుపు.

**రైల్వే కోడూరు జూన్ 8 రిపబ్లిక్ న్యూస్.**



తిరుపతి జిల్లా రూరల్ మండలం చంద్రగిరి నియోజకవర్గ తిరుచానూరు పంచాయతీ దామినేడు లో ఈ నెల 12 శుక్రవారం జరగనున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కూడా ఛైర్మన్ రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద్ రెడ్డి,రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు, ఆయనతోపాటు రైల్వేకోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి కూటమి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుందని అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు,

అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభఅని,

ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో దేశాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, ఆర్థిక పురోగతి, సాంకేతిక రంగ అభివృద్ధిలో విశేష ఫలితాలు సాధించిందని అన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కొరకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తూ కొనసాగుతుందని అందులో భాగంగానే ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేస్తూ,దేశ, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేశాయని పేర్కొన్నారు. ఈ విజయాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి నిర్వహిస్తున్న బహిరంగ సభను రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఎన్ డి ఏ కూటమి నాయుకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన తెలుగుదేశం ప్రభుత్వం మరిన్ని మంచి పథకాల ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు